ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం, జులై 09, 2026

# తాడిచెర్ల బొగ్గు గని సింగరేణికే ఫిక్స్..
# హైదరాబాద్‌ల కిషన్ రెడ్డి అన్నకు వెల్కమ్ నెక్స్ట్ లెవల్!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 9:** తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణి ఖాతాల, మన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్న హైదరాబాద్‌లో అడుగుపెట్టేసరికి సీన్ మామూలుగా లేదు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గరికి మన బీజేపి లీడర్లు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, దోస్తులు భారీగా ఊరికింన్రు. కిషన్ రెడ్డి అన్నకు దండలేసి, పూల వర్షం కురిపించి, 'జై శ్రీరామ్' 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలతో ఏరియానంతా గడగడలాడించారు. బొగ్గు గని మనకొచ్చింది కాబట్టి ఇక వేలాది మంది కార్మికుల పొట్ట నిండుతది, సంస్థకు గండం తప్పిన గిరాకీతగ్గదని కార్మికులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. "సింగరేణిని పక్కా బరాబర్ గట్టిగ చేస్తాం, కార్మికుల సంక్షేమానికి లైఫ్ ఇస్తాం" అని కిషన్ రెడ్డి అన్న ఈ సందర్భంగా గట్టిగ చెప్పండి. సింగరేణి భవిష్యత్తు ఇక పటాస్ లెక్క మెరుస్తదని లోకల్ లీడర్లు పండగ చేసుకుంటున్నారు. ఈ ప్రోగ్రామ్‌ల స్టేట్ బీజేపి జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రెసిడెంట్ భరత్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రటరీ ఏదెల్లి అజయ్ కుమార్‌తో పాటు గల్లీ లీడర్లు అంతా కలిసి జి. కిషన్ రెడ్డి అన్నను, స్టేట్ బీజేపి ప్రెసిడెంట్ రాంచందర్ రావు అన్న దగ్గర మస్తుగా సన్మానించి షేక్ హ్యాండ్ ఇచ్చింన్రు.



హైదరాబాద్ సేఫ్ ప్లేస్ - అందుకే పెట్టుబడులు వస్తున్నాయి : సీఎం రేవంత్ రెడ్డి 2



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు 2



మెల్‌బోర్న్‌లో మోదీకి ఘన స్వాగతం.. మార్వెల్ స్టేడియం 'హౌస్‌ఫుల్' 2




ట్రైన్‌లనే కొత్త జంట హనీమూన్ దుకాణం.. టీటీఈకి పడ్డది పెద్ద బొక్క..! 3

# మూసీకి గ్రీన్ సిగ్నల్..
# ఇదీ..రేవంత్ అన్న 'పైసల'మార్క్..!

- ఏకంగా ఏడువేల కోట్లకు పైగా ఫండ్స్ ఖరారు..
- హిమాయత్‌సాగర్ టు బాపూఘాట్ కతర్నాక్ ప్లాన్..
- పైసల వేటలో సర్కార్ దూకుడు..
- ముస్తాబవుతున్న 21 కిలోమీటర్ల కారిడార్!
- ఇక హైదరాబాద్ లండన్ లెవలే..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:** అరేయ్ భాయ్.. మన సీఎం రేవంత్ అన్న ఎట్లనైనా సరే మూసీ నది రూపరేఖలు మార్చేయాలని గట్టిగానే ఫిక్స్ అయ్యిండు. మాట ఇస్తే వెనక్కి తగ్గేదే లేదంటూ.. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన మూసీ రివర్‌ఫ్రంట్‌కి అఫీషియల్‌గా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిండు. ఏదో నార్మల్ గా కాదు.. ఏకంగా రూ. 7,345.12 కోట్ల భారీ నిధులకు పరిపాలనా అనుమతులు ఇస్తూ సర్కార్ ఆర్డర్స్ పాస్ చేసింది. ఇక మూసీ నది చుట్టుపక్కల ఖేల్ షురూ కాబోతున్నది!

## పైసల లెక్క.. వేరే లెవెల్ పక్కా!


ఇంత పెద్ద మొత్తంలో పైసలు ఎక్కడి నుంచి వస్తాయి అనుకుంటున్నారా...దానికి కూడా మన సర్కార్ కిరాక్ ప్లాన్ వేసింది. రెండు రూట్లలో ఈ నిధులను సెట్ చేయబోతున్నారు.. మొదటి రూట్ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఏకంగా రూ. 4,500 కోట్ల భారీ లోన్ గుంజబోతున్నారు. ఇక..



రెండో రూట్ మిగిలిన రూ. 2,845.12 కోట్లను మన హెచ్ఎండీఏ లేదా టీజీఐఐసీ అకౌంట్ల నుంచి లోన్ రూపంలో సర్దబోతున్నారు. అచితే ఈ ఏడువేల కోట్లలో భూసేకరణ ఖర్చులు ఉండవు బాస్.. అదంతా సపరేట్ ముచ్చటనేనంట..

## ఎక్కడ షురూ.. ఎక్కడివరకు జోరు?

ఫస్ట్ ఫేజ్‌లో భాగంగా జోన్-1ఏ, జోన్-1బీ కారిడార్లలో పనుల స్పీడ్ పెంచబోతున్నారు. మొత్తం



21 కిలోమీటర్ల మేర ఈ డెవలప్‌మెంట్ జరగనుంది. మ్యాప్ ఎట్ల ఉందంటే..హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కిలోమీటర్లు..ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కిలోమీటర్లు.

## యాక్షన్ ప్లాన్ రెడీ.. వర్క్ స్పీడ్ ఫుల్ బాడీ!

ఈ మెగా ప్రాజెక్టు పనులను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్) విధానంలో నడిపించాలని డిసైడ్ చేశారు. పైగా పని పక్కాగా జరుగుతుందా లేదా అని చూసుకోవడానికి ఒక 'ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ'ని కూడా పెడుతున్నారు. దీనికి సంబంధించి తదుపరి యాక్షన్‌కి దిగాలంటూ అధికారులకు సర్కార్ ఆర్డర్స్ ఇచ్చేసింది.

ఇక మూసీ నది మీద రేవంత్ సర్కార్ వేసిన ఈ స్కెచ్‌తో.. ఇక హైదరాబాద్ సిటీ లుక్కే మారిపోబోతుంది. అపోజిషన్ వాళ్లు ఏమన్నా సరే, సర్కార్ మాత్రం "తగ్గేదే లే.. మూసీని మార్చేదే" అంటూ రాకెట్ స్పీడ్‌తో ముందుకు దూసుకెళ్తోంది!



# అంబర్‌పేట ఓటర్ల లొల్లి..
### మల్లికార్జున యాదవ్ గ్యాంగ్ ఫుల్ బిజీ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 9:** అంబర్‌పేట డివిజన్ చెన్నారెడ్డినగర్ గల్లీలల్ల ఇప్పుడు ఓటర్ల జాబితా పరేషాన్ జరుగుతోంది. జనాలకు ఓటు హక్కుల తిప్పలు ఉండొద్దని మన బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున యాదవ్ తన గ్యాంగ్‌తో కలిసి గల్లీలనే ఒక హెల్ప్ డెస్క్ దుకాణం పెట్టిండు. ఇయ్యాల పొద్దున్నుంచే సీన్‌లకి దిగిన యాదవ్ టీం.. కొత్త ఓటర్ల నమోదు, లిస్టుల పేర్లను చేకింగ్‌ను గట్టిగా చేస్తున్నారు. కొత్తగా ఓటు కావాల్సినోళ్లకు దగ్గరుండి ఫామ్‌లు నింపుతూ ఫుల్ హెల్ప్ చేస్తున్నారు. గల్లీ జనాలు కూడా "మంచి పని చేసింన్రు భాయ్.. పైసల్ మిగిలినయి, టైం సేవ్ అయింది" అనుకుంటూ హెల్ప్ డెస్క్ కాడికి ఫుల్లుగా క్యూ కడుతున్నారు.



# సర్ ప్రాసెస్ మస్తు ఈజీ..
### ఆఫ్రోస్ భాయ్ హెల్ప్ సెంటర్ సూపర్ బిజీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 9:** ఎన్ఐఆర్ (సర్) ముచ్చట ప్రతి ఓటరుకు పక్కా తెలిసేలా చేయడమే మన టార్గెట్ అంటూ బాగ్ అంబర్ పేట బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ లీడర్ ఆఫ్రోస్ పటేల్ భాయ్ ముందటికొచ్చిండు. బాగ్ అంబర్‌పేట్ రెడ్ బిల్డింగ్ కాడ గడిచిన వారం రోజుల సంధి ఒక కిరాక్ హెల్ప్ సెంటర్ పెట్టి, ఆన్‌లైన్ గిట్లే ఆఫ్‌లైన్ పబ్లిక్‌కు ఫుల్ సపోర్ట్ చేస్తున్నరు. ఇందుల భాగంగ అంబర్‌పేట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ మొహమ్మద్ సద్దాం హుస్సేన్ తన 'ఎన్యుమరేషన్ ఫామ్'ను ఆన్‌లైన్‌ల ఖతర్నాక్‌గా కంప్లీట్ చేసింన్రు. ఆ సక్సెస్ ఫుల్ ఫామ్‌ను మన ఆఫ్రోస్ పటేల్, మొహమ్మద్ అజార్ కలిసి సద్దాం భాయ్ చేతికిచ్చి ముఖంల నవ్వులు పూయించింన్రు.

# ఇల్లు మారకున్నా ఓటు గల్లంతు..
### అంబర్‌పేట్‌ల ఎన్నికల అధికారుల తమాషాలు!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 9:** నేను ఇల్లు మారలేదు, గిల్లు మారలేదు.. అయినా నా ఓటును ఇంకో అడ్రస్‌కు మార్చి, మల్ల పూర్తిగా డిలీట్ చేసింన్రు.. ఎన్నో ఏండ్ల సంది ఓటేస్తున్న నన్ను, ఇప్పుడు కొత్త ఓటరు లెక్క 'ఫారం-6' పెట్టుకోమంటే ఏంది ముచ్చట?" అంటూ తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్, ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ సలాహుద్దీన్ భాయ్ అంబర్‌పేట్ ఎన్నికల ఆఫీసర్ల తీరుపై ఫుల్ ఫైర్ అయిండు.

అంబర్‌పేట్‌లోని ప్రేమ్‌నగర్‌లో తన ఫ్యామిలీ ఓట్లను ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా, ఇష్టమొచ్చినట్లు వేరే బూత్‌కు మార్చేసింన్రని మండిపడ్డడు. ఓటును గయబ్ చేయడం అంటే పౌరుడి ఉనికినే క్వశ్చన్ చేయడమని, ఇది ప్రజాస్వామ్యంపై డైరెక్ట్ దాడి అని అన్నాడు. ప్రతి నిజమైన ఓటును కాపాడటం ఎలక్షన్ సిస్టమ్ బాధ్యత అని చెప్తూ.. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సలాహుద్దీన్ గట్టిగనే కంప్లైంట్ ఇచ్చిండు.




# బాగ్ అంబర్‌పేట్‌ల కాంగ్రెస్ హెల్ప్ డెస్క్ షురూ..
### ఉషశ్రీ అక్క ఎంట్రీతో ఓటర్ల ముచ్చట ఖతర్నాక్ గురూ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 9:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ల 'సర్ హెల్ప్ డెస్క్'ను మన ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్, కంటెస్టెంట్ కార్పొరేటర్ శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ అక్క పటాస్ లెక్క స్టార్ట్ చేసింది. ఈ సందర్భంగా ఉషశ్రీ అక్క లోకల్ పబ్లిక్‌కు గట్టిగనే ఒక ముచ్చట చెప్పింది.. "మన ఓటు మన హక్కు భాయ్.. దాన్ని మనమే కాపాడుకోవాలె." అంటూ ఓటర్ లిస్ట్‌ల ఏమన్నా తప్పులుంటే సరిచేసుకోవడానికి, ఫామ్స్ నింపడానికి ఈ హెల్ప్ డెస్క్ మస్తు పనికొస్తుందని, జనం అంతా ఈడికొచ్చి కిర్రాక్ ఛాన్స్‌ను బరాబర్ వాడాలని కోరింది. ఈ ప్రోగ్రామ్‌ల టీపీసీసీ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ అన్న, డివిజన్ ప్రెసిడెంట్ రావుల సుధాకర్, పుట్ట రాకేష్ గౌడ్, చంద్రశేఖర్, అబ్బు భాయ్, సర్ఫరాజ్, సైఫుల్లా తదితర హస్తం పార్టీ లీడర్లు, కార్యకర్తలు అంతా కలిసి గట్టిగన హడావుడి చేసిన్రు..

# బండి భగీరథ్‌కు బెయిల్..
### చంచల్‌గూడ జైలు నుండి రిలీజ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:**

పోక్సో కేసుల బుక్కై చంచల్‌గూడ జైల్లో ఉన్న బండి భగీరథ్‌కు మొత్తానికి తెలంగాణ హైకోర్టు సాధారణ బెయిల్ ఇచ్చింది. గిన్ని రోజుల సంది నడిచిన పంచాయితీకి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడ్డది. ఇన్వెస్టిగేషన్ ఖతమైపోయి, ఛార్జ్‌షీట్ దాఖలు చేసే టైం రావడం.. పైగా నిందితుడు ఆల్రెడీ 49 రోజులకు పైగా జైల్లోనే మగ్గడంతో కోర్టు ఈ సడలింపు ఇచ్చింది. కానీ, హైకోర్టు ఊరికే వదిలేయలే.. గట్టి షరతులే పెట్టింది..లక్ష రూపాయల పర్సనల్ బ్యాండ్ తో పాటు ఇద్దరు షూరిటీలను ఇయ్యాలె... పోలీసుల ఇన్వెస్టిగేషన్‌కు కరెక్ట్‌గా సహకరించాలె...సీన్‌ల ఉన్న సాక్షులను బెదిరించడం, బుజ్జగించడం లాంటివి అస్సలు చేయొద్దని కండిషన్ పెట్టింది. పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ పోక్సో కేసులో గిన్ని రోజుల సంది నడిచిన హైడ్రామాకు.. భగీరథ్‌కు బెయిల్ రావడంతో కాస్త ఉపశమనం లభించింది.



## కాచిగూడల ఫోన్ కొట్టేసిన నేపాలీలు..
### ఖేల్ ఖతం చేసి లోపలేసిన పోలీసులు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 9:** హర్యానా సంది వచ్చిన సోను కుమార్ అనే భాయ్.. ఊరికి పోదామని కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చిండు. సాయంత్రం దాకా టైం ఉందని, పక్కనే ఉన్న "హైదరాబాద్ దమ్ హోటల్"ల కడుపు నిండా టిఫిన్ చేసిండు. బయటకొచ్చి మస్తీగా ఫోన్ చూస్తుండగా.. ఒక్కసారిగా ఇద్దరు కిలాడీలు ఎంట్రీ ఇచ్చి చేతిలకెల్లి ఫోన్ గుంజుకొని జంప్ అయ్యిన్రు... సోను గాబరా పడి కాచిగూడ పోలీస్ స్టేషన్‌ల పంచాయితీ పెట్టిండు.



సీన్‌లకి దిగిన పోలీసులు గల్లీల ఉన్న సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టి, టెక్నాలజీ వాడి దొంగల జాతకం బయటకు తీసిన్రు. తీరా చూస్తే ఆ ఫోన్ కొట్టేసింది మన గల్లీ దొంగలు కాదు.. నేపాల్ దేశం నుంచి సందిగ్ధంలో వచ్చిన శంకర్ అలియాస్ నవీన్, రాజేష్ అలియాస్ మహేష్ అని తేలింది. ఇద్దరు నేపాలీ దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నరు, కోర్టు ముందు నిలబెట్టి, జడ్జ్ సాబ్ ఆర్డర్‌తో చంచల్‌గూడ జైలుకు రిమాండ్ చేసి ఖేల్ ఖతం.. దుకాణం బంద్ చేసింన్రు..




# ఫీజుల పైసలు ఇస్తరా..
### ఇండ్ల ముందట కూసోమంటరా ...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:** తెలంగాణ విద్యా వ్యవస్థ ఆగమాగం అయిందని, 14 లక్షల మంది స్టూడెంట్స్ బతుకులు గాలిల దీపం లెక్క మారినయ్ అని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ సర్కార్ పై ఫైర్ అయిండు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ పైసలు రాక, కాలేజీల వాళ్లు సర్టిఫికెట్లు ఇయ్యక, నౌకర్లు వచ్చినా జాయిన్ కాలేక స్టూడెంట్స్ సచ్చిపోతున్నారు. కోర్టు, జీవోలు, కమిటీల పేరుతో కాలయాపన చేసి, పైసలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింన్రు. "ఫీజు రియిబర్స్మెంట్ మా హక్కు... భిక్షం కాదు" అని గట్టిగా చెప్పింన్రు.

స్టూడెంట్స్ అకౌంట్లలో పైసలు వేసి, వారంరోజుల కాలేజీకి కట్టకపోతే ఆర్ఆర్ యాక్ట్ పెడతారా, బ్లాక్ లిస్టుల పెడ్తారా అంటూ మొత్తుకున్నరు..డిస్ట్రిక్ట్ లల్ల డీఈఓ , ఎంఈవో లే లేరు కానీ, స్టూడెంట్స్ మీద జులుం చేస్తరా అని అడిగింన్రు... ప్రభుత్వం ఇట్లనే నిర్లక్ష్యం చేస్తే, ఈ నెల 14న "చలో కలెక్టరేట్" పైసలు ఇవ్వకపోతే ఢిల్లీల రాహుల్ గాంధీ ఇండ్ల ముందట వేలాది మందితో ధర్నా చేస్తమని హెచ్చరించింన్రు. తెలంగాణ ఉద్యమం లెక్క మరో విద్యార్థి ఉద్యమానికి సై అన్నరు. ఈ ముచ్చట్లలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కో-చైర్మన్ నందగోపాల్, నరసింహ నాయక్, సానియా, నరేష్, సతీష్‌లు ఉన్నరు.

# సీఎం అయినా తాతే కదా.. కిచెన్‌ల దూరిన రేవంత్ సాబ్..
# మనవడి కోసమే పూరీల లొల్లి!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:** మన సీఎం రేవంత్ అన్న పాలిటిక్స్‌లో ఎంత మ్యాటర్ ఉన్నా, పబ్లిక్‌ల ఎంత గర్జిస్తున్నా.. ఇంట్లోకి వస్తే మాత్రం పక్కా ఫ్యామిలీనే అనిపించుకుంటున్నాడు. పొద్దున సంది రాత్రి వరకు మీటింగ్‌లు, డెవలప్‌మెంట్ పనులతో తీరిక లేకుండా ఉన్నా.. దొరికిన గ్యాప్‌ల ఫ్యామిలీతో చిల్ అవుతూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాడు. తాజాగా తాత-మనవల ముచ్చట చూస్తే ఎవరికైనా దిల్ ఖుష్ కావాల్సిందే... అసలు సంగతి ఏందంటే.. మనవడు వచ్చి "తాతా.. నువ్వు పూరీలు చేస్తేనే తింటా" అని పట్టుబడితే.. ఇక సీఎం సాబ్ మాత్రం ఏం చేస్తాడు.. ఖుర్చీ దిగి కిచెన్‌ల దూరిపోయిండు.. చేతిలో పిండి ముద్ద పిసికి మనవడిని పక్కన కూర్చోబెట్టుకొని పూరీలు వత్తడం స్టార్ట్ చేసిండు. "తాత.. నువ్వు పూరీలు తింటేనే అని మనవడు అడిగితే తప్పుతుందా.. పక్కన మనవడు, చేతిలో పిడికెడు పిండి, దోసిట్లో



నవ్వులు, గుండ్రంగా లేని డజన్ పూరీలు... బిజీ షెడ్యూల్ల ప్రజా జీవితంలో మనవడితో కలిసి పూరీలు వేస్తూ గడిపిన ఈ కొన్ని క్షణాలు మధుర జ్ఞాపకాలు." అంటూ పాలిటిక్స్‌ల ఎంత తోపైనా.. మనవడి ముందర ఏ తాత అయినా సాదాసీదాగా లొంగిపోవాల్సిందే అని ఈ వీడియోతో ప్రూవ్ చేసిండి..తాత-మనవల ఈ ప్యార్ చూసి నెటిజన్లు కూడా "సలాం రేవంత్ అన్న.. మస్తీ చేశావ్" అంటూ కామెంట్లు పెడుతున్నారు!

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/


## స్టాక్ మార్కెట్లకు మళ్లీ జోష్.. లాభాల్లో ముగిసిన సూచీలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇయ్యాల లాభాలతో ముగిశాయి. రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంక్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా బీఎస్‌ఈ సెన్సెక్స్ 238.22 పాయింట్ల లాభంతో 76,741.82 వద్ద స్థిరపడింది. ఇక, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 80.75 పాయింట్లు పెరిగి 23,962.80 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో సన్ ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచి మార్కెట్లకు ఊతమిచ్చాయి. అయితే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ నష్టపోవడంతో సూచీల లాభాలు పరిమిత

మయ్యాయి. మరోవైపు, బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు ఉత్తమ పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.38 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.80 శాతం మేర లాభపడ్డాయి.







## హైదరాబాద్ సేఫ్ ప్లేస్

### అందుకే పెట్టుబడులు వస్తున్నాయి : సీఎం రేవంత్ రెడ్డి


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:** 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్స్ట్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారన్న ఆయన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని కోరారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు.



## భారతీయ పరిశ్రమలపై చైనా గుత్తాధిపత్యం

### - దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు: ఖర్గే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** భారతదేశంలోని అత్యంత కీలకమైన పరిశ్రమలను చైనాకు అప్పగించడం ద్వారా మోదీ సర్కార్ జాతీయ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మోదీ ప్రభుత్వం కీలక రంగాలను చైనాకు అప్పగించి, చైనీయులు మరింతగా వృద్ధి చెందడానికి పలు అవకాశాలు కల్పించిందని విమర్శించారు. చైనా ఇప్పటికీ భారత వ్యూహాత్మక పరిశ్రమలను శాసిస్తోందని ఒక మీడియా ఇచ్చిన రిపోర్టును ఆధారంగా చేసుకొని ఖర్గే, మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అయితే కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి కానీ, బీజేపీ నుంచికానీ స్పందన రాకపోవడం గమనార్హం. ఆరేళ్ల క్రితం గల్వాన్ లోయలో 20 మంది భారత వీర జవాన్లు ప్రాణత్యాగం చేసిన తర్వాత ప్రధాని మోదీ చైనాకు క్లీన్ చిట్ ఇచ్చారని ఖర్గే ఆరోపించారు. "మన వీరజవాన్లు మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించారు. కానీ మోదీ ప్రభుత్వం భారతదేశ ప్రయోజనాలను చైనాకు తాకట్టు పెట్టింది" అని ఖర్గే ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.



## అణు ఇంధనం నుంచి రక్షణ వరకు కీలక ఒప్పందాలు

### - భారత్-ఆస్ట్రేలియా ప్రధానుల ద్వైపాక్షిక చర్చలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:**

పౌర అణుశక్తి, సముద్ర భద్రత, కీలక ఖనిజాలు వంటి పలు కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసేందుకు భారత్-ఆస్ట్రేలియా పలు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. వాణిజ్యం, రక్షణ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఇండోనేషియా నుంచి ఆస్ట్రేలియా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. అనంతరం భారత్-ఆస్ట్రేలియా సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలను క్రికెట్‌తో పోలుస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారురెండు దేశాల మధ్య సంబంధాలకు క్రికెట్ ఒక దౌత్య భాషలా పనిచేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మెల్‌బోర్న్‌ను ప్రపంచ క్రీడా రాజధానిగా భావిస్తారని, ఇక్కడ క్రీడల గురించి మాట్లాడకపోవడం అంటే క్రికెట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించకపోవడమే అని అన్నారు. భారత్-ఆస్ట్రేలియా సమావేశాల తీరును క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లతో పోల్చిన ప్రధాని, మన కార్యాచరణ వన్డే మ్యాచ్‌లా స్పష్టమైన లక్ష్యంతో ఉంటుందని తెలిపారు. అలాగే నిర్ణయాలు టీ20 మ్యాచ్‌లా వేగంగా ఉంటాయని, భాగస్వామ్యం మాత్రం టెస్ట్ మ్యాచ్‌లా బలంగా, చిరస్థాయిగా కొనసాగుతుందని అన్నారు.

## ఇస్రో మరో ఘనత..

### గగన్‌యాన్ పారాచూట్ పరీక్ష విజయవంతం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** భారత తొలి మానవ అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం రూపొందించిన ప్రధాన పారాచూట్ వ్యవస్థను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్‌లో ఉన్న ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ డ్రాప్ జోన్‌లో భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్-76 విమానం నుంచి 2.5 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఎయిర్‌డ్రాప్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో డమ్మీ బరువుతో కూడిన పేలోడ్‌ను ప్రధాన పారాచూట్ సురక్షితంగా మందగింపజేసి విజయవంతంగా దిగువకు తీసుకు వచ్చింది.



గగన్‌యాన్ క్రూ మాడ్యూల్‌ను అంతరిక్షం నుంచి సముద్రంలో సురక్షితంగా దించేందుకు ఉపయోగించే మొత్తం 10 పారాచూట్ల వ్యవస్థలో ప్రధాన పారాచూట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజయంతో గగన్‌యాన్ తొలి మానవరహిత జీ-1 (+1) మిషన్‌కు అవసరమైన పారాచూట్ వ్యవస్థ పనితీరు, విశ్వసనీయతపై మరింత విశ్వాసం ఏర్పడిందని ఇస్రో ఈ సందర్భంగా వెల్లడించింది.

## బీబీనగర్ ఎయిమ్స్ దేశంలోనే అత్యుత్తమ వైద్య కేంద్రంగా ఎదుగుతుంది

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఇయ్యాల గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌లో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, లక్ష్మణ్, ఎయిమ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రులు బీబీనగర్ ఎయిమ్స్‌లోని అన్ని భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, బీబీనగర్ ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యుత్తమ'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' గా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణం రూ.1,000 కోట్ల వ్యయంతో కొనసాగుతోందని, ఇప్పటివరకు 87 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 24 విభాగాలు పనిచేస్తుండగా, ఇప్పటికే రెండు ఎంబీబీఎస్ బ్యాచ్‌లు విద్యాభ్యాసం చేస్తున్నాయని వెల్లడించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో రోజుకు సుమారు 1,800 మంది ఓపీ రోగులకు వైద్య సేవలు అందుతున్నాయని, అత్యవసర వైద్య సేవలతో పాటు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. టెలిమెడిసిన్ సేవలను కూడా విజయవంతంగా అందిస్తున్నామని, ఇప్పటికే లక్ష మందికి పైగా ప్రజలు ఈ సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. పరిశోధన రంగానికి కేంద్ర ప్రభుత్వం రూ.64 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ప్రస్తుతం 128 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వెయ్యికి పైగా పరిశోధనా పత్రాలు (పబ్లికేషన్స్) వెలువడటం సంస్థ పురోగతికి నిదర్శనమని అన్నారు. దేశంలో తొలిసారిగా బీబీనగర్ ఎయిమ్స్‌లో



కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే 547 వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎయిమ్స్ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.



## మెల్‌బోర్న్‌లో మోదీకి ఘన స్వాగతం..

### మార్వెల్ స్టేడియం 'హౌస్‌ఫుల్'

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి మెల్‌బోర్న్ మార్వెల్ స్టేడియంలో ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి 30 వేల మందికిపైగా ఎన్‌ఆర్‌ఐలు హాజరయ్యారు. దీంతో ఒక్కసారిగా స్టేడియమంతా కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్.. మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యం పట్ల ఆస్ట్రేలియా ప్రజలు, ప్రధాని ఆల్బనీస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిడ్నీలో గతంలో రెండుసార్లు ప్రవాస భారతీయులను కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు మోదీ. అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం ఉంటే, మెల్‌బోర్న్‌లో ఐకానిక్ స్టేడియం ఉందని పేర్కొన్నారు. అయితే.. నేడు మార్వెల్ స్టేడియంలో అభిమానుల సందడి నెలకొనడంతో 'ఈ షో హౌస్‌ఫుల్.. బ్లాక్‌బస్టర్' అని మోదీ వ్యాఖ్యానించగా.. అక్కడివారు ఒక్కసారిగా హర్షధ్వానాలతో హోరెత్తించారు.

## రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు...

### - కేటీఆర్ సెటైర్లు

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 9:** రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం



సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.



## కోడల్ని కూతురిని చేసి పెళ్లి చేసిన మామ..


### కన్యాదానం చేసి ఘనంగా అప్పగింతలు... గిట్ల ఉండాలే మనుషులంటే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** మనసున్న మారాజు అంటే ఈయనేమో భయ్యా.. కొడుకు చనిపోతే కోడలిని అనాథను చేయకుండా, సొంత బిడ్డలా చూసుకుని, దగ్గరుండి మరీ ఇంకో పెళ్లి చేసిండు ఒక మామ. ఈ రోల్ మోడల్ ముచ్చట మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లాలో జరిగింది. దినేశ్ వైరాగి కొడుకు కపిల్‌కు, ప్రియాంకతో 2018లో పెళ్లయింది. అంతా మంచిగున్నప్పుడే క్యాన్సర్ మహమ్మారి కొంపముంచింది. ఏడాది పాటు కొట్లాడినా ఫలితం లేకుండా 2023లో కపిల్ చనిపోయాడు. దాంతో 24 ఏండ్లకే ప్రియాంక ఒంటరిదైపోయింది. కోడలి దుఃఖం చూసి ఆ మామ తట్టుకోలేకపోయాడు. "సమాజం ఏమనుకుంటే నాకేంది.. నా బిడ్డ జిందగీ ముఖ్యం" అనుకున్నాడు. గట్టిగా డిసైడ్ అయి, విదిశా జిల్లాకు చెందిన గోవింద్ అనే మంచి కుర్రాడిని వెతికి పట్టుకున్నాడు. భోపాల్‌లోని ఒక రిసార్ట్‌లో 350 మంది సమక్షంలో లగ్గం ఘనంగా జరిపాడు. పెళ్లి ఖర్చంతా తానే భరించి, తండ్రి ప్లేస్‌లో నిలబడి కన్యాదానం చేసిండు. కోడలిని కూతురిలా అత్తగారింటికి సాగనంపిన ఈ మామ పెద్ద మనసుకు జనాలు ఫిదా అయిపోతున్నారు. నిజంగా హ్యాట్సాఫ్ ఇది ముచ్చట.

## నా వల్లే భారత్, పాక్ యుద్ధం ఆగింది

### - నోబెల్ బహుమతి కూడా నాకే రావాల్సింది: ట్రంప్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 9:** భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇంకా పాత పాటే పాడుతున్నారు. గతేడాది మే నెలలో భారత్ చేపట్టిన సిందూర్ ఆపరేషన్‌లో 11 విమానాలు కూలిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే అవి భారత్, పాకిస్థాన్‌లలో ఏ దేశానికి చెందిన విమానాలని ఆయన వివరిణ ఇవ్వలేదు. కానీ ఆయన వల్లే ప్రపంచంలో 8 యుద్ధాలు ఆగాయని ట్రంప్ చెపుకొచ్చారు. అందుకే నోబెల్ బహుమతి కూడా తనకే రావాల్సి ఉందని, కానీ అలా జరగలేదని అన్నారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తూ ట్రంప్ మీడియాతో ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా భారత్ మాత్రం ఈ విషయాన్ని ముందు నుంచే ఖండిస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో



తమకు అమెరికా ఎటువంటి మధ్యవర్తిత్వం చేయలేదని పలుమార్లు స్పష్టం చేసింది. ఇరు దేశాల సైనికాధికారుల చర్చలు ఫలించడం వల్లే ఆ యుద్ధాన్ని నిలిపివేసినట్లు పేర్కొంది. ట్రంప్ మాత్రం ఈ విషయంలో తన వైఖరిని మార్చుకోవడం లేదు. తను లేకపోతే ఈ రెండు దేశాల మధ్య అణు యుద్ధం జరిగేదని అన్నారు. అంతే కాకుండా భారత్ దాడులు నిలిపివేసినందుకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తనను అభినందించారని చెప్పారు. పాకిస్థాన్‌లో 3 నుంచి 5 కోట్ల మందిని అమెరికా ప్రధాని చొరవే కాపాడిందని ఆయన చెప్పినట్లు ట్రంప్ పేర్కొన్నారు.



## కేసీఆర్‌కు నమ్మకం లేకనే హరీశ్‌రావును ఆ పదవి నుంచి తొలగించారు: మంత్రి ఉత్తమ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 9:** మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్‌లు పూర్తి అవుతాయని తెలిపారు బ్యారేజీలో డ్యామేజీల మరమత్తులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వండి అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



## కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి ఇవ్వలేదు: భట్టి విక్రమార్క

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 9:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు..పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు



## బీఆర్ఎస్ అవినీతి సొమ్మును అమరవీరులకు పంచాలి: కవిత

**ఇయ్యాల్టి న్యూస్, భద్రాద్రి, జూలై 9:** బీఆర్ఎస్ అకౌంట్‌లోని రూ.1400 కోట్ల అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు కోటి చొప్పున పంచాలని టీఆర్ఎస్ పార్టీ అధినేత కవిత అన్నారు. కొత్తగూడెం పీవీకే5 భూగర్భగనిని కవిత నేడు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు అవినీతి సొమ్ము ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చింది కాదా అని ప్రశ్నించారు. ఆ డబ్బును పంచిన తరవాతనే ప్రజల మధ్యకు వచ్చి నిలబడాలని వ్యాఖ్యానించారు. ఎవరివల్ల అవినీతి జరిగిందో వారినే ముందు పెట్టి మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ జన్మలో బాగుపడదని వ్యాఖ్యానించారు. రూ.188 కోట్లతో పయనీర్ పత్రికను బీఆర్ఎస్ కొనుగోలు చేసిందని ఆరోపించారు. తెలుగులో చెప్పిన అబద్దాలు సరిపోనట్టు ఇప్పుడు ఇంగ్లీష్ లో కూడా అబద్దాలు చెబుతారని వ్యాఖ్యానించారు. అవినీతి గురించి మాట్లాడినందుకే తనను పార్టీలో నుండి తీసేశానని అన్నారు. అయినప్పటికీ తాను ఆగిపోలేదని సొంతంగా పార్టీ పెట్టుకుంటే దానిపై ఎలక్షన్ కమిషన్ కు వెయ్యి ఫిర్యాదులు ఇచ్చారన్నారు. పార్టీ పెట్టుకుంటే భయంలేదని అన్నారని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. తన వార్తలు రాస్తే ఎందుకు రాశారని కేటీఆర్ ఫోన్లు చేసి అడుగుతున్నారని ఆరోపించారు. తాను ఎప్పుడూ పర్సనల్ విషయాలు మాట్లాడలేదని, ప్రాణం పోయినా మాట్లాడను అని అన్నారు. జోడెద్దుల్లా పార్టీని నడిపించాల్సినవాళ్లు ప్రజల సమస్యలు మర్చిపోయి దున్నపోతుల్లా తనపై కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## ఇద్దరు పిల్లల తల్లీ.. ఇంకోడితో పెళ్లి.. మొగుడిని ముంచి లవర్‌తో ఎంజాయ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 9:** దునియాలో నమ్మకాలు ఎట్లా పోతున్నాయో చెప్పడానికి హర్యానాలో జరిగిన ఈ కతర్నాక్ ముచ్చటే ఎగ్జాంపుల్. పెళ్లయి ఇరవై ఏండ్లు.. ఇద్దరు కొడుకులు ఉన్నారనే పట్టింపు గింత కూడా లేకుండా, రేఖ అనే ఆమె సతీష్ అనే ప్రియుడితో కలిసి లేచిపోయింది. అంతటితో ఆగకుండా రాజస్థాన్ పోయి గుడిలో సీక్రెట్‌గా రెండో పెళ్లి కూడా చేసుకున్నది. వాట్సాప్ స్టేటస్‌లలో ఆ పెళ్లి ఫోటోలు, వీడియోలు చూసి మొగుడు మనీష్ కుమార్ షాక్‌తో మైండ్ బ్లాక్ అయిపోయాడు. ట్విస్ట్ ఏందంటే.. ఈ కిలాడీ పెళ్లాం, ఆమె ఫ్యామిలీ కలిసి ప్లాన్ ప్రకారం మొగుడి భూమి, ఇల్లు అమ్మేసి పైసలన్నీ నొక్కేశారు. దాంతో పాపం ఆ మొగుడు, ఇద్దరు పిల్లలు, ముసలి తల్లితో రోడ్డున పడ్డాడు. కానీ, మనోడు గిట్లనే వదిలేయకుండా.. పెళ్లి ఫోటోల సాక్ష్యాలన్నీ పట్టుకొని హిసార్ కోర్టు మెట్లెక్కాడు. కేసు సీరియస్ అవ్వడంతో జడ్జ్ గారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నిందితురాలైన భార్య, ఆమె ప్రియుడు, ఫ్యామిలీ మెంబర్స్ అందరికీ నోటీసులు పంపించి.. ఈ ఏడాది నవంబర్ 25న కోర్టుకు వచ్చి లెక్క చెప్పాలని ఆర్డర్ వేశారు.. మొగుడిని ముంచి ప్రియుడితో ఎంజాయ్ చేద్దామనుకున్న ఆ లేడీకి.. ఇప్పుడు కోర్టు గట్టిగా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేలా ఉంది!







## పరువాలు ఆరబోస్తూ .. ప్రిషా రాజేష్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** టాలీవుడ్ నటి ప్రిషా రాజేష్ సింగ్ (ప్రషా సింగ్) అల్లు శిరీష్ సరసన 'బడ్డీ' సినిమాలో ఎయిర్ హోస్టెస్ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ, తన గ్లామరస్, బోల్డ్, పూల్ సైడ్ మరియు బీచ్ ఫొటోలను షేర్ చేస్తుంటారు.

## అలా పోజ్ ఇచ్చిన బ్యూటీ రోష్నీ..

### నెట్టింట ఫోటోలు వైరల్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** అందానికి అభినయం తోడైతే అవకాశాలు అవే వస్తాయి. అందుకు ఉదాహరణ బాలీవుడ్ క్యూట్ గర్ల్ రోష్నీ వాలియా. టీవీలో యాడ్స్‌తో కెరీర్ ప్రారంభించి వెంటనే మై లక్ష్మీ తేరే ఆంగన్‌కీ వంటి టీవీ షోల్లో మెరిసిన ఈ ఉత్తరప్రదేశ్ అలహాబాద్ బ్యూటీ... ఆ తర్వాత బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఇక ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ బ్యూటీ తన ఫోటో షూట్ లు షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది. అలానే ఇప్పుడు ఆమె కొన్ని ఫోటోలు షేర్ చెయ్యగా అవి వైరల్ గా మారాయ్.





## అందాలతో కైపెక్కిస్తోన్న ఊర్వశి రౌటెలా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా కేవలం సినిమాల్లోనే తన అందాల ఆరబోతను అందించడం లేదు.. సోషల్ మీడియాలోనూ తన అందాల విందుతో కైపెక్కిస్తోంది.




## రుక్మిణి వసంత్‌కి రూ.3కోట్లు, నయనతారకి రూ.12 కోట్లు..

### కియారా, యష్‌కి అయితే ఏకంగా.. టాక్సిక్ తారలకు భారీ భారీ రెమ్యునరేషన్లు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** కెజిఎఫ్ సినిమా తర్వాత యశ్ హీరోగా భారీగా తెరకెక్కుతున్న సినిమా టాక్సిక్. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో భారీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు దాదాపు 500 కోట్లకు పైగా భారీ బడ్జెట్ పెడుతున్నారు. అడల్ట్, వైలెన్స్ కథాంశంతోనే ఈ సినిమా తెరకెక్కుతుంది అని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రెండు గ్లింప్స్, ఒక సాంగ్ రిలీజ్ చేసారు.

తాజాగా ఈ సినిమా బడ్జెట్ లో రెమ్యునరేషన్స్ కే భారీగా ఖర్చు అవుతున్నట్టు తెలుస్తుంది. 500 కోట్ల బడ్జెట్ లో వంద కోట్లు మెయిన్ ఆర్టిస్టుల రెమ్యునరేషన్స్ కే పోతున్నాయట. హీరో యశ్ దాదాపు 50 కోట్ల రెమ్యునరేషన్ తో పాటు ప్రాఫిట్స్ లో లాభాలు వచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాడట. ఇక కియారా అద్వానీకి 15 కోట్లు ఇస్తున్నారట. నయనతారకు 12 కోట్లు, రుక్మిణి వసంత్ కి 3 కోట్లు, తారా సుతారియా, హ్యూమా ఖురేషిలకు రెండు కోట్ల చొప్పున ఇస్తున్నారట. దర్శకురాలు, సాంకేతిక నిపుణులతో కలిపి ఈ లెక్క వంద కోట్లు దాటిందట.

ఇక మేకింగ్‌కి కూడా భారీగానే ఖర్చుపెడుతున్నారు. పీరియాడిక్ సెటప్ లో సినిమా కావడంతో ఆర్ట్ డిపార్ట్మెంట్‌కి కూడా బాగానే ఖర్చు అవుతుందట. మరి కెజిఎఫ్ సక్సెస్‌తో ఈ టాక్సిక్‌కి జనాలు వస్తారా? భారీ కలెక్షన్స్ వస్తాయా చూడాలి.

## 'లెనిన్'ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత?

### హిట్ అవ్వాలంటే ఎన్ని కోట్లు కలెక్ట్ చేయాలి..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్స్ పై నాగార్జున, నాగవంశీ నిర్మాణంలో మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో అఖిల్, భాగ్యశ్రీ జంటగా లెనిన్ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా జులై 10న రిలీజ్ కానుంది. ఈ సినిమా హిట్ అవ్వడం అఖిల్ కి చాలా ముఖ్యం. ఈ సినిమాకు బాగానే ఖర్చుపెట్టారు. దాదాపు 70 కోట్లకు పైగా బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కించినట్టు తెలుస్తుంది. లెనిన్ ప్రీ రిలీజ్ బిజినెస్ మొత్తం అయిపోయింది. లెనిన్ సినిమాని జీ5 ఓటీటీ 19 కోట్లకు డిజిటల్ రైట్స్, శాటిలైట్ రైట్స్ కలిపి కొనుక్కుందని సమాచారం. హిందీ వర్షన్ సపరేట్ గా మరో 9 కోట్లకు అమ్మినట్టు సమాచారం. ఇక ఆడియో రూపంలో దాదాపు 6 కోట్లు వచ్చాయట.




అలా నాన్ థియేట్రికల్ బిజినెస్ లోనే దాదాపు 34 కోట్లు వసూలు చేసింది అఖిల్ లెనిన్ సినిమా. ఇక నైజాంలో అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాని స్వంతంగా రిలీజ్ చేస్తున్నాయి. ఆంధ్ర 10 కోట్లకు, సీడెడ్ 4 కోట్లకు, ఓవర్సీస్, రెస్టాఫ్ ఇండియా 10 కోట్లకు అమ్మినట్టు సమాచారం. నైజాం దాదాపు 10 కోట్ల లెక్క వేసుకున్న ఈ సినిమాకు దాదాపు 34 కోట్ల వరకు థియేటరికల్ బిజినెస్ జరిగింది. ఈ సినిమా హిట్ అవ్వాలంటే కనీసం 70 కోట్ల గ్రాస్ వసూలు చేయాలి. అంటే కనీసం 35 కోట్ల షేర్ రావాలి. ఈ సినిమాపై మంచి హైప్ ఉంది. ఇప్పుడు వేరే పెద్ద సినిమాలు ఏమి లేవు కాబట్టి లెనిన్ సినిమా ఈజీగా 70 కోట్ల కలెక్షన్స్ రాబడుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు అఖిల్ హైయెస్ట్ కలెక్షన్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమా 51 కోట్ల గ్రాస్. మరి దానిని దాటి అఖిల్ తన కెరీర్ లో మొదటి కమర్షియల్ హిట్ కొడతాడా చూడాలి.



## అందాలతో సెగలు రేపుతున్న సన్యా మల్హోత్రా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జులై 9:** మోస్ట్ బ్యూటిఫుల్ బాలీవుడ్ బ్యూటీ సన్యా మల్హోత్రా గురించి సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 'దంగల్' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపును సంపాదించుకుంది. అయితే ఇటీవల కాలంలో సినిమాల్లో కాస్త తక్కువగా కనిపిస్తున్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలు, స్టైలిష్ లుక్స్‌ను అభిమానులతో పంచుకునే సన్యా తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈసారి ట్రెండీ అవుట్‌ఫిట్‌లో స్టైలిష్ పోజులతో ఫోటోలకు ఫోజులిచ్చి ఆకట్టుకుంది.




## ట్రైన్‌లనే కొత్త జంట హనీమూన్ దుకాణం.. టీటీఈకి పడ్డది పెద్ద బొక్క..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 9:** దునియాలో ఎవరైనా పెళ్లయ్యాక హోటల్‌కి పోయి హనీమూన్ చేసుకుంటారు. కానీ ఈ కొత్త జంట మాత్రం నెక్స్ట్ లెవెల్ థింక్ చేసింది.. నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ల తాము బుక్ చేసుకున్న ఫస్ట్ ఏసీ క్యాబిన్‌ను ఏకంగా ఫైవ్ స్టార్ హోటల్ రూమ్‌లా మార్చేసింది. ట్రైన్ స్టార్ట్ అవ్వడమే ఆలస్యం.. ఆన్‌లైన్ డెకరేటర్లను పిలిపించి కూపే అంతా ఎర్ర గులాబీలు, హార్ట్ బెలూన్లు, 'ఐ లవ్ యూ' బోర్డులతో లగ్జరీగా అలంకరించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

అయితే.. మన ఇండియన్ రైల్వేస్ రూల్స్ ప్రకారం ఇట్లా ట్రైన్ల సొంత దుకాణం పెట్టడం అస్సలు నడవదు భాయ్. సెక్యూరిటీ రూల్స్ బ్రేక్ చేసి, ప్రైవేట్ డెకరేటర్లను లోపలికి రానిచ్చినందుకు రైల్వే పెద్ద సార్లు సీరియస్ అయ్యారు. ఇంకేముంది.. ఆ కొత్త జంటకు సపోర్ట్ చేసిన టీటీఈ ని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆర్డర్లు ఇచ్చారు. కొత్త జంట ఏమో ఖుషీగా హనీమూన్ జర్నీ ఎంజాయ్ చేసింది కానీ.. పాపం ఆ టీటీఈ సాబ్‌కి మాత్రం ఉద్యోగం ఊడి పెద్ద బొక్క పడ్డది!

## పోలీసోళ్లతో నవీన్ పొలిశెట్టి కిలాడీ ముచ్చట్లు..

### "సార్.. గన్ ఎట్ల పట్టుకోవాలో నేర్పండి" అని అడిగితే సీపీ సజ్జనార్ సాబ్ ఇచ్చిన పంచ్ ఏందంటే!...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 9:** మన టాలీవుడ్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి ఎక్కడుంటే అక్కడ నవ్వుల పండగే భాయ్. తాజాగా మల్కాజ్‌గిరి 'పోలీస్ గేమ్స్ మీట్'కి చీఫ్ గెస్ట్‌గా పోయిన మనోడు.. అక్కడ ఉన్న పెద్ద పెద్ద పోలీస్ సార్లతోనే గమ్మత్తైన పంచ్‌లు వేసి నవ్వులు పూయించాడు. పైగా త్వరలోనే తాను స్క్రీన్‌పై ఫుల్ లెంగ్త్ పోలీస్ ఆఫీసర్ అవతారం ఎత్తబోతున్నా అని క్రేజీ అప్‌డేట్ కూడా ఇచ్చేశాడు.

వేదికపై నవీన్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరి సీపీ సుమతి మేడం చేసిన అండర్ కవర్ ఆపరేషన్ వీడియోను తెగ మెచ్చేసుకున్నాడు. "మేడమ్.. మీ యాక్టింగ్ కిరాక్ ఉన్నది, మా సినిమాలో కూడా ఒక రోల్ చేయండి" అని ఆఫర్ ఇచ్చాడు. అంతటితో ఆగకుండా పక్కనే ఉన్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ వైపు తిరిగి.. "సార్, సినిమాలో గన్ ఎట్ల పట్టుకోవాలో కాస్త ట్రైనింగ్ ఇయ్యండి" అని అమాయకంగా అడిగాడు. మనోడి ముచ్చట వినగానే సీపీ సజ్జనార్ సారు మధ్యలో దూరి.. "గన్ ట్రైనింగ్ ఓకే కానీ తమ్ముడూ.. ఒరిజినల్ బుల్లెట్లతో కాదు సుమా!" అంటూ గట్టిగా నవ్వేశారు. దానికి నవీన్ పొలిశెట్టి గింత కూడా గ్యాప్ ఇవ్వకుండా.. "మా సినిమాల్లో అన్నీ ఫేక్ బుల్లెట్లే ఉంటాయి సార్.. అయినా నాకు కనీసం గన్ ఎత్తడం కూడా రాదు" అని చేతులెత్తేయడంతో పోలీస్ సార్లంతా పగలబడి నవ్వారు. ఏదేమైనా.. మన 'జాతి రత్నం' పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకుండానే, ఖాకీ సార్లందరినీ తన కామెడీతో అరెస్ట్ చేసేశాడని నెటిజన్లు మురిసిపోతున్నారు..



ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396